క్లుప్తంగా

కమనీయం.. చెన్నమయ్య స్వామి కల్యాణం


శ్రీదేవి,భూదేవి సమేత చెన్నమయ్య స్వామి కల్యాణం జరిపిస్తున్న దృశ్యం

యాడికి: రెడ్డి గుడిసెలు గ్రామ సమీపంలో గల చెన్నమయ్య కోనలో బుధవారం స్వామి వారి కల్యాణం కమనీయంగా సాగింది. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. చెన్న కేశవ స్వామి ప్రధాన అర్చకుడు హరికృష్ణ శర్మ, చెన్నమయ్యస్వామి అర్చకుడు రామా రాయుడు శ్రీదేవి భూదేవి సమేత చెన్నమయ్య స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపుగా ఆలయం ముందు ఏర్పాటు చేసిన వేదికకు తీసుకొచ్చారు. అనంతరం వేదమంత్రోచ్ఛార ణల నడుమ స్వామి కల్యాణం జరిపించారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామి కల్యాణాన్ని తిల కించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలతో అన్నదానం ఏర్పాటు చేశారు.

కేసుల్లో పురోగతి సాధించాలి


ఏఎస్పీని సన్మానించిన బీసీ సంఘం నాయకులు

తాడిపత్రి: పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి బుధవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. పెం డింగ్ కేసులపై సిబ్బందితో ఆరా తీశారు. కేసు లను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలని ఎస్ఐ గౌస్‌బాషాను ఆదేశించారు. ఇదిలా ఉండగా బీసీ సంఘం నాయకులు నాయకులు ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం తాడిపత్రి పట్టణ క్యాలెండ ర్‌ను ఏఎస్పీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కోటేగంటి నబి రసూల్, టంగుటూరి వెంకటేష్, రామకృష్ణ, బ్రహ్మయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసా పురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆలయ మాస్టర్ ప్లాన్‌పై బుధవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. మాస్టర్ ప్లాన్ అమలుకు గత ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్లాన్‌ను సిద్ధం చేసేందుకు వివిధ కంపెనీలు దాదాపు రూ.35 లక్షల వరకూ డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో ఆశిష్ ఇన్‌ఫ్రా కో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ ఇంజినీర్ అయిన రామాంజనేయులు ఉచితంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చాడు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అధికారులు ప్లాన్‌లో కొన్ని మార్పులు చేయాలని సూచించారు. ఆలయ ఈఓ కే వాణి, దేవదాయశాఖ ఇంజినీర్ సతీష్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

తాడిపత్రి: నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేద లకు ప్రభుత్వం ఇంటి స్థలాలతో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని గణేష్ నగర్, సీపీఐ కాలనీ, రూరల్‌పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీల్లో పర్యటిస్తూ పేదల నుంచి ఇంటి స్థలాలతోపాటు పక్కా గృహాల నిర్మాణం కోసం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు పట్టణ ప్రాం తాల్లో రెండు సెంట్లు, రూరల్, మండల ప్రాం తాల్లో 3 సెంట్ల చొప్పున ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమం లో సీపీఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్య క్షుడు నారాయణరెడ్డి, రామాంజి, మండలాధ్య క్షుడు ఓబులేసు గోపాల్ పాల్గొన్నారు.

కేబుల్.. రైతుల్లో గుబుల్

- పోలీసులకు సవాల్‌గా మారిన కేబుల్ చోరీలు
- డ్రిప్ పరికరాలనూ వదలని వైనం
- రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న దొంగలు


పెద్దమట్లగొందిలో కేబుల్‌ను కట్ చేసుకుపోయిన దృశ్యం

శింగనమలలో పంచాయతీ మోటర్‌ను కేబుల్‌ను కట్ చేసి ఎత్తుకెళ్లిన దృశ్యం

శింగనమల: నియోజకవర్గంలో వ్యవసాయ మోటార్ల కేబుల్ చోరీలతో రైతులు గుబులు చెం దుతున్నారు. చోరీలు రోజురోజుకు పెరిగిపోతుం డటంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. శింగనమల మండలం గోవిందరాయునిపేట, సోదనపల్లి, ఈస్ట్ నరసా పురం, పెద్దమట్లగొంది, చిన్నమట్లగొంది గ్రామాల్లో నెల రోజుల్లోపే మూడు సార్లు కేబుల్ చోరీ జరిగిందంటే దొంగల చేతివాటం ఏవిధం గా ఉందో అర్థం చేసుకోవచ్చు. చివరకు పొలాల్లో పరిచిన డ్రిప్పు లాటర్లను కూడా వదలడం లేదు.

రైతులకు తీవ్రనష్టం..

నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లో వ్యవసాయ బోర్లకు చెందిన కేబుల్‌ను ఎత్తుకెళ్తుండటంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అసలు పంటలు పం డక, ప్రభుత్వ నుంచి ఎలాంటి సాయం అందక కష్టాల్లో అన్నదాతలను చోరీలు కోలుకోలేని విధంగా దెబ్బతీస్తున్నాయి. విద్యుత్ కేబుల్‌తో పాటు డ్రిప్ పరికరాలు కూడా ఎత్తుకెళ్తుండటం తో ఏం చేయాలో తెలి యక రైతులు సతమ తమవుతున్నారు. పదుల సం ఖ్యలో రైతులు కేబుల్ దొంగల బారిన పడి విలవిలలాడు తున్నారు. ఇం త జరుగుతున్నా పోలీసులు మాత్రం వాటిని అరి కట్టడంలో విఫలమ య్యారన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు చోరీలను అరికట్టాలని రైతులు కోరు తున్నారు.

కేబుల్ చోరీలు మచ్చుకు కొన్ని...

- గత నెల 12న దొంగలు శింగనమల మండలం సోదనపల్లి, ఈస్ట్ నరసాపురం, మట్లగొంది గ్రామాల చెం దిన 20 మంది రైతుల వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు కట్ చేసుకొని ఎత్తుకెళ్లారు.
- జనవరి 31న శింగనమల మండలం సోదనపల్లి, ఈస్ట్ నరసాపురం, మట్లగొంది గ్రామాల్లో దాదాపు 15 మంది రైతులకు చెందిన వ్యవ సాయ మోటార్లకు వేసిన కేబుల్‌ను చోరీ చేశారు.

- ఈనెల 9న శింగనమల మండలం పెద్దమట్లగొంది, చిన్న మట్లగొంది గ్రామాల్లో 15 మంది రైతులకు చెందిన వ్యవసాయ విద్యుత్ మోటార్లకు చెందిన కేబుల్‌ను కట్ చేసుకొని దొం గలించుకుపోయారు. ఇదే రోజు శింగన మల గ్రామ పంచాయతీకి చెందిన వాటర్ స్కీం మెటార్ల కేబుల్‌ను దొంగలించుకొని పోయారు. ఇప్పటికీ నాలుగు సార్లు ఇలా కేబుల్‌ను కట్ చేసు కొని పోయారు. దీనిపై పంచాయతీ సర్పంచ్ శిం గనమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే రోజు రాత్రి బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోను 10 వ్యవసాయ మోటార్లకు చెం దిన కేబుల్ వైర్లను కట్ చేసుకొని దొంగలించుకు పోయారు.

చోరీలను నియంత్రించాలి



నకున్న 5 ఎకరాల్లో వ్యవసాయ మోటారు బోరు కింద వేరుశనగ, టమాట, బెండ, పత్తి పంటలు సాగు చేశాను. జనవరి 31వ తేది రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 14 మీటర్ల కేబుల్‌ను దొంగలించుకుపోయారు. కొత్త కేబుల్ మీటర్ రూ.120తో 14 మీటర్లకు రూ.1680 వెచ్చించి తెచ్చుకున్నాం. ఇప్పటికైనా పోలీసులు కేబుల్ చోరీలను నియంత్రించాలి.
–చౌరెడ్డి, సోదనపల్లి, శింగనమల మండలం

నిందితులను పట్టుకుంటాం



వ్యవసాయ మోటార్లకు చెందిన కేబుల్‌ను దొంగలించుకుపోతున్న నిందితులను త్వరలోనే పట్టుకుంటాం. కొంతమంది ఆకతాయిల పని ఇది. కేబుల్‌ను కట్ చేసు కొని పోయి, కేబుల్‌ను కాల్చి అందులోని కాపర్ తీగను అమ్ముకుంటున్నారు. దీనిపై ఇప్పటికే నిఘా వేశాం. దొంగలను పట్టుకుని రైతులకు న్యాయం చేస్తాం.
– కౌలుట్లయ్య, సీఐ, శింగనమల

'ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్'


మాట్లాడుతున్న సీపీఎం నేత శ్రీనివాసులు

గుంతకల్లుటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ బడ్జెట్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు బి.శ్రీనివాసులు, సీపీఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సురేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో వామ పక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పేద, కార్మిక, కర్ష కులకు వ్యతిరేకంగా ఉందన్నారు. వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి నిధులు కేటాయించకపో వడం దారుణమన్నారు. అనంతపురం జిల్లా అభి వృద్ధికి బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలని అనేక ఉద్యమాలు చేసినా పట్టించుకోలేదన్నారు. అన్నివర్గాల ప్రజలను నిరాశకు గురిచేసి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా ప్రవేశపెట్టిన బడ్జెట్, మోదీసర్కారు మోసాలపై ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు విస్తృత ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతి, సీపీఐ మండల కార్యదర్శి రాము, నాయకులు పాల్గొన్నారు.

ఆ రైల్వేలైన్లను 'సౌత్ కోస్ట్'లోనే కొనసాగించాలి


డీఆర్ఎంకు వినతి పత్రం ఇస్తున్న జగదీష్

గుంతకల్లు: ఆదాయ వనరులు కల్గిన రైల్వేలైన్లను సౌత్ కోస్ట్ రైల్వేలోనే కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీ.జగదీష్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఆయన డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనేశ్వర్ డివిజన్‌లో కలిపిన కిరణ్‌డోల్ రైల్వేలైన్, రాయచూ ర్–నాల్వార్ సెక్షన్‌ను సికింద్రాబాద్ విలీనం చేశార న్నారు. ఈ మార్గాలను సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌లో కొనసాగించేలా ఒత్తిడి తీసుకురావాలని డీఆర్ఎం కు ఆయన విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో రద్దు చేసిన హుబ్లీ–విజయవాడ, యశ్వంతపూర్–విజయవాడ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాల న్నారు. యశ్వంతపూర్–టాటానగర్ ఎక్స్‌ప్రెస్ రైలును గుంతకల్లు జంక్షన్ మీదుగా మళ్లించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీ నాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, రూరల్ కార్యదర్శి రామురాయల్, కార్మిక సంఘం నాయ కుడు దేవేంద్ర, సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా రంగనాథుడి రథోత్సవం


రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులు


ప్రత్యేక అలంకరణలో బొలికొండ రంగనాథుడు

గుత్తి రూరల్: తొండపాడు గ్రామంలో బుధవారం రం గనాథుడి రథోత్సవం నేత్ర పర్వంగా సాగింది. రంగ నాథుడి ఉత్సవమూర్తులను బుధవారం సాయంత్రం ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేకంగా అలంకరించిన రథం(తేరు)లో ఉంచారు. ఆలయ అర్చకులు అదిశే షయ్య, రాఘవేంద్రాచార్యులు, పలుకూరి రవికుమార్ వేదమంత్రాలతో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే జయరాం, ఈఓ రామాంజనేయులు రథాన్ని లాగి ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు రంగ నాథ స్వామి నామస్మరణ చేస్తూ రథాన్ని ముందుకు లాగారు. గ్రామ శివారులోని జమ్మి చెట్టు వరకూ ఊరే గించారు.

వైభవంగా రంగనాథుడి కల్యాణం

బుధవారం వేకువజామున ఆలయంలో స్వామివారికి నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణ కట్టపై శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడికి అర్చకులు కల్యాణం జరిపించగా భక్తులు స్వామికి అక్షింతలు సమర్పించి ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ పరిసరాల్లో గాజుల అంగళ్లు, ఆట వస్తువుల అంగళ్లు, తినుబండారాల అంగళ్లు, ఊయలలు, జాయింట్‌వీల్లు భక్తులతో కిటకిటలా డాయి. ఈసందర్భంగా పన్నేరపు బండ్లు ఆకర్షణగా నిలిచాయి. బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రవీణ్, దేవేంద్రనాయక్ సిబ్బందితో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెడ్ ప్లస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గుం తకల్లు డీఎస్పీ శ్రీనివాసులు, గుత్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, ఆశాబేగం ఆధ్వర్యంలో భారీ బం దోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మాణిక్య రం గనాథ స్వామి ఆలయ ధర్మకర్త మాకంశ్రీకాంత్, ఆలయ కమిటీ అధ్యక్షుడు జీవీ.రామన్, గ్రామ పెద్దలు చిన్నరెడ్డియాదవ్, రంగస్వామిరెడ్డి యాదవ్, డేగామద్దిలేటి, ఆలయ సిబ్బంది రామకృష్ణ, బాలు మోహన్, సురేష్ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ


వెంకటరాజా నంద కిశోర్


శెట్టిపల్లి శశిధరరెడ్డి

గుత్తి: పట్టణానికి చెందిన విద్యార్థి జేఈఈ మెయి న్స్‌లో ప్రతిభ చాటాడు. పట్టణంలోని కొత్తూ రులో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు రఘురామ్, ప్రతిభ దంపతుల కుమారుడు వెంక టరాజ నంద కిశోర్ మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్‌లో 99.95 పర్సంటైల్ సాధిం చాడు.

శింగనమల: సీ.బండమీదపల్లికి చెందిన రైతు శెట్టి పల్లి నరసింహారెడ్డి, రమణమ్మ దంపతుల కుమా రుడు శెట్టిపల్లి శశిధరరెడ్డి మంగళవారం విడుద లైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.97 పర్సం టైల్ సాధించాడు. తలిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

భక్తిశ్రద్ధలతో రుద్ర హోమం


విశేష అలంకరణలో కోన రంగనాథస్వామి


అశ్వత్థంలో ఉత్సవ మూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

తాడిపత్రి రూరల్: మాఘ పౌర్ణమిని పురస్కరిం చుకుని పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రుద్ర హోమం జరిగిం ది. అర్చకులు యోగానందశర్మ, కుమారశర్మ ఆధ్వ ర్యంలో కార్యక్రమం చేపట్టారు. అంతకు మునుపు బుగ్గరామలింగేశ్వరునికి అర్చకులు శంకరయ్య ఆధ్వర్యంలో మహాభిషేకం నిర్వహించారు. పార్వ తిదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించి పూజలు చేపట్టారు. మండలంలోని ఆలూరు కోనలో భూదే వి, శ్రీదేవి సమేత రంగనాథస్వామి, ఓబులేసు కోనలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు స్వామివా ర్లను దర్శించుకున్నారు.

ఘనంగా నారాయణ స్వామి కల్యాణం

పెద్దపప్పూరు: మండలంలోని అశ్వత్థ క్షేత్రంలో మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని అశ్వత్థ నారా యణస్వామి, శ్రీ చక్ర భీమలింగేశ్వర ఆలయాల్లో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూదేవి, శ్రీదేవి సమేత అశ్వత్థ నారాయణ స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరి గింది. శ్రీ చక్ర భీమలింగేశ్వరస్వామి వెండి తొడు గుతో భక్తులకు దర్శనమిచ్చారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

గార్లదిన్నె: కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయ కులు వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం వైఎ స్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, సమక్షంలో జిల్లా నేత ఆలూరి సాంబశివారెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజా నాథ్, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యం లో గార్లదిన్నె కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓబిరెడ్డి, నాయకుడు నారపరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు పరమేశ్వరరెడ్డి, ఎన్ఎస్‌యూఐ అనంతపురం నగర నాయకులు నిశాంత్ రెడ్డి వైఎస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారికి అనం త కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ వైఎ స్సార్‌సీపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరా మన్నారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృ షి చేస్తామన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి


అనంతను సన్మానిస్తున్న సంజీవరాయుడు

యాడికి: మండలంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెం కటరామిరెడ్డి నాయకులకు సూచించారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ యాడికి మండల కన్వీనర్‌గా నియ మితులైన తూట్రాళ్లపల్లి సర్పంచు మంగళ సంజీవ రాయుడు బుధవారం ఆయన్ను అనంతపురంలోని స్వగృహంలో కలిశారు. ఈసందర్భంగా సంజీవరా యుడు అనంతను పూలమాల, దుశ్శాలువాతో సత్కరించారు. తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ జెం డాను ఎగురవేసేందుకు రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తానని సంజీవరా యుడు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ వెంకటరామి రెడ్డి, నాయకులు కేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబుళ రెడ్డి, కోనా జగదీశ్వర రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

సైకో వీరంగం

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని మెయిన్ బజార్లో బుధవారం ఓ సైకో గంటపాటు నగ్నంగా తిరు గుతూ వీరంగం సృష్టించాడు. రాళ్లు తీసుకొని షాపులు, హోటళ్లపై దాడి చేశాడు. దీంతో జనాలు భయభ్రాంతులకు గురయ్యారు. స్థాని కులు సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు సైకోను పుట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పామిడి: పీ కొండాపురం గ్రామానికి మస్తాన ప్ప(63) కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొం దుతూ బుధవారం మృతి చెందాడు. హెడ్ కాని స్టేబుల్ ఇశ్రాయేల్ తెలిపిన వివరాలు..మస్తానప్ప గతనెల 24న కటికబజార్ మీదుగా మాంసం మార్కెట్‌కు బయలుదేరాడు. తీరా కటికవీధి వద్ద పెద్దకాలువ దాటుతూ ప్రమాదవశాత్తు కిందప డ్డాడు. ఈక్రమంలో కాలువపై ఉంచిన రేకు గుచ్చుకోవడంతో రక్త గాయాలపాలయ్యాడు. వెం టనే కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించాడు. చికిత్స ఫలించకపోవడంతో అక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆలయాల పరిశీలన

పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయం, తగ్గు ఆల యంలోని అనంత గజగరుడ లక్ష్మీనారాయణ స్వామి, చిన్న విఠోబ ఆలయాన్ని బుధవారం కర్నూలు దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ పరిశీలించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు దేవగుడి సోమశంకర్ శర్మ, రామేశ్వర శర్మ, చంద్రాశర్మ, అనిల్, విశ్వనాథశర్మ డిప్యూటీ కమిషనర్‌కు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. ఈఓ క్రిష్ణయ్య ఉన్నారు.

గుర్తింపు కార్డులు అందించాలి

పుట్లూరు: కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అం దించాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు. ఈ మేరకు ఆయన బుధ వారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

తేరు.. జనహోరు


కొండమీద రాయుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


తినుబండారాలు కొనుగోలు చేస్తున్న భక్తులు


ఆలయంలో హారతి తీసుకుంటున్న భక్తులు

బుక్కరాయసముద్రం: కొండమీదరాయుని తిరు నాల సందర్భంగా మండల కేంద్రం భక్తులతో సందడిగా మారింది. పెద్ద సంఖ్యలో తరలివ చ్చిన భక్తులు రథోత్సవాన్ని తిలకించి పరవశించి పోయారు. రథం ముందు కొబ్బరి కాయలు, గుమ్మడి కాయలను కొట్టి మొక్కులు తీర్చుకు న్నారు. తినుబండారాలు, బొమ్మలు, గాజుల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలా డాయి.


సూర్యప్రభ వాహనంపై కొండమీదరాయుడు


రథం ముందు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


స్వామికి నమస్కరిస్తున్న భక్తులు


గాజులు కొనుగోలు చేస్తున్న మహిళలు


జంపింగ్ నెట్‌లో చిన్నారుల సందడి